విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు

పథకం సరే...
అమలులో సవాళ్లు

విశాలాంధ్ర-కొవ్వూరు : ఈ నెల 15న కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నుంచి విజయవాడ బస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. కానీ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి. అవేమిటో ఒకసారి నిశితంగా పరిశీలిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల్లో తగినంతమంది సిబ్బంది లేకపోవడం, రవాణాకు అవసరమైన బస్సులు లేకపోవడం, ▶మిగతా 2లో..

కార్యకర్తలకు స్ఫూర్తి... సీపీఐ జిల్లా మహాసభలు

విశాలాంధ్ర-తణుకు: కమ్యూనిస్టు ఉద్యమాల్లో ముఖ్య భూమిక పోషించిన తణుకులో గత రెండు రోజులుగా జరిగిన సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా 27వ మహాసభలు భవిష్యత్తు కార్యాచరణకు శ్రీకారం చుట్టాయి.మొదటి రోజు జరిగిన ప్రజాప్రదర్శనతో తణుకు పట్టణం అరుణవర్ణం దాల్చగా పట్టణ వాసులు గత ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చాయి. ప్రదర్శనలో రెడ్ షర్ట్ వలంటీర్లు చేసిన కవాతు, ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు, అరుణ కాంతులతో సాగిన మహిళా వాహిని ప్రజలను ఆకట్టుకున్నాయి. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ప్రసంగాలు

పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని కలిగించాయి. మరో వైపు బహిరంగ స్థలి నుంచి ప్రధాన వీధుల వరకు ఏర్పాటు చేసిన మైక్ సిస్టం ద్వారా అశేష జనవాహినికి నాయకుల సందేశాలు చేరాయి. ఒకవైపు పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,కార్మిక, కర్షక విధానాలను ఎండగడుతూనే మరోవైపు సీపీఐను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ వారి ప్రసంగాలతో పార్టీ క్యాడర్లో స్ఫూర్తిని నింపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు లేబర్ కోడ్లు, నల్లసాగు చట్టాలపై చేసిన వ్యాఖ్యలు తణుకు పారిశ్రామిక వాడల్లో చర్చలు లేపాయి. జిల్లాలో భూ పోరాటాలు, ▶మిగతా 2లో..

భయపెడుతున్న గోదావరి

- పోటెత్తిన వాగులు
- ముంపునకు గురైన రహదారులు
- నిలిచిపోయిన రాకపోకలు
- రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో గోదావరి వరద
- మెరక ప్రాంతాలకు సామాగ్రి తరలింపు
- నిరంతర పర్యవేక్షణతో స్థానికులను అప్రమత్తం చేస్తున్న అధికారులు



విశాలాంధ - వేలేరుపాడు : గోదావరి వరద అంత కంతకు పెరుగుతూ ముంపు గ్రామాల ప్రజలను భయపెడుతున్నది. బుధవారం కూడా గోదావరి వరద క్రమంగా పెరుగుతూ పల్లపు ప్రాంతాలను ముంచెత్తింది. ఇప్పటికే ఎద్దువాగు పోటెత్తడంతో కోయిదా, కట్కూరు పంచాయతీలోని సుమారు 15 గ్రామాలకు గడిచిన రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయిన విషయం విధితమే. ఆయా గ్రామాలకు అవసరాల నిమిత్తం పడవపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భద్రాచలం వద్ద 43 అడుగులు వరద పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాల వలన మండలంలో వరద పోటెత్తుతున్నది. వేలేరుపాడు నుండి రుద్రంకోట వెళ్లే రహదారి, మరోవైపు కన్నాయిగుట్ట వెళ్లే రహదారి ముంపునకు గురైంది. ఎగువ ప్రాంతంలో గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారి వరద వదల డంతో మండలంలోని నిర్వాసితులకు ఆందోళన మొదలైంది. గోదావరి ఇంకా పెరిగితే తాట్కూర్ గొమ్ము, రేపాకగొమ్ము గ్రామాలకు వెళ్లే అవకాశం ఉండదు. ముంపు గ్రామాల్లో అధికారులు పర్యవేక్షించి ▶మిగతా 2లో..

చిట్టీల పేరుతో రూ.2 కోట్లకు టోకరా

- లబోదిబోమంటున్న భాధితులు
- తిరుగుడుమెట్టలో కలకలం

విశాలాంధ్ర -తాళ్లపూడి : తాళ్లపూడి మండలం టి.మెట్ట గ్రామం లో చిట్టీలు వేస్తూ కిరాణ వ్యాపారం చేస్తున్న బెల్లంకొండ సత్యనారాయణ అనే వ్యక్తి భార్యతో సహా పరారయ్యారు. దీనితో టి.మెట్టలో చిన్న పెద్ద కుటుంబాల జనం లబోదిబోమంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గ్రామానికి రావటం, డబ్బులు దాచుకున్న వారు గగ్గోలు పెడుతూ రోడ్డెక్కటం మొత్తం మీద గ్రామం అంతా గందరగోళంగా మారింది. వడ్డీ ▶మిగతా 2లో..

మరో మూడు రోజులు రాకపోకలు బంద్

విశాలాంధ్ర - అమలాపురం : చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మతు పనుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు ▶మిగతా 2లో..

గోదావరి పరివాహక ప్రాంతాల్లో పటిష్ఠ చర్యలు

- వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం
- కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కలెక్టర్ వెట్రి సెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : గోదావరికి వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంతాల్లో పటిష్ట ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ప్రాణ నష్టం లేకుండా ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. ఈ రెండు మండలాల్లో పలు గ్రామాలు గోదావరి వరద ఉధృతికి ముంపు బారిన పడే అవకాశాలు ఉండడంతో ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. బుధవారం రాత్రి ఏలూరులోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరి వరద ▶మిగతా 2లో..

సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: ఉల్లాసంగా..ఉత్సాహంగా కార్యకర్తలు తరలివచ్చి ఒంగోలులో జరిగే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య కోరారు. బుధవారం కుక్కునూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 23వ తేదీ నుంచి 25 వరకు సీపీఐ జాతీయ,రాష్ట్ర సమితి ప్రముఖుల ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు ఒంగోలు పట్టణంలో జరగనున్నట్టు పేర్కొన్నారు. ఈ సభల్లో పోలవరం ముంపు..పరిహారంపై గళమెత్తనున్నట్టు తెలిపారు. ముంపులో ఉన్న ప్రతి మండలాన్ని యూనిట్‌గా పరిగణించి నష్టపరిహారం చెల్లించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించనున్నట్టు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన త్యాగధనుల న్యాయం కోసం సీపీఐ ప్రభుత్వంతో యుద్ధం చేస్తుందన్నారు. మహాసభలకు మండలంలోని కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం ▶మిగతా 2లో..

అచ్యుతాపురం - శ్రీరంగపట్నం రోడ్డు నిర్మించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మా రోడ్డుకు మాత్రం స్వాతంత్రం రాలేదని అచ్యుతాపురం గ్రామానికి చెందిన కరుటూరి చంటిబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అచ్యుతాపురం

గ్రామం నుండి త్రినాధపురం గ్రామం వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. రహదారిపై నడవాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని , గత వైసిపి ప్రభుత్వం లో కూడా ఇదే రహదారి పై పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో జిల్లా పరిషత్ నిధులతో మరమ్మతులు చేసి క్వారీలో ఉన్న సట్టు మట్టి తీసుకువచ్చి రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు పేర్కొన్నారు. మరల కొంతకాలానికి రోడ్డు మొత్తం పాడైపోవడంతో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 10 లక్షల రూపాయల ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో జాతీయ రహదారిని ఆనుకుని సచివాలయం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించారు. వర్షం పడితే చాలు రోడ్డంతా వాహనాల రాకపోకలకు బురద మాయంగా తయారవుతోంది. ఇదే రహదారిపై పాఠశాలలకు, కళాశాలలకు, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయాలంటే మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణం రావలసిన గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కోక తప్పడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి అచ్యుతాపురం నుండి శ్రీరంగపట్నం గ్రామం వరకు సీసీ రోడ్డు, లేక తారు రోడ్డు నిర్మించాలని గ్రామానికి చెందిన కరుటూరి చంటిబాబు కోరుతున్నారు.

వైసీపీ ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయిలో కమిటీలను నిర్మించేందుకు రాష్ట్రంలోని అల్లూరి సీతా రామరాజు, అనకాపల్లి జిల్లాల ఇన్చార్జిగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి చిటికిన శ్రీనివాస రావును నియమించినట్లు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పటిష్టచర్యలు (1వ పేజీ తరువాయి)

ఉధృతిపై కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో గల భద్రాచలం నుండి వరద నీరు అధికంగా విడుదల చేస్తున్న నేపథ్యంలో గోదావరి ఉధృతి పెరిగిందన్నారు. ఇప్పటికే గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో మరికొద్ది గంటల్లో రెండో ప్రమాద హెచ్చరిక కూడా జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వరద ఉధృతికి కుక్కునూరు, వేలేరుపాడు మండ లాల్లో పలు లోతట్టు గ్రామాలు బారిన పడే అవకాశం ఉందని చెప్పారు. అందువల్లే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించా మన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు 30 మరుగుదొడ్లను నూతనంగా నిర్మించినట్టు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో మరబోట్లను సిద్ధంగా ఉంచామన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఎప్పటికప్పుడు వరద సమాచారం తెలుసుకునేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రజలకు ఎటువంటి అవసరాలు ఉన్నప్పటికీ వెంటనే కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని కలెక్టర్ సెల్వి సూచించారు.

తరలిరండి (1వ పేజీ తరువాయి)

చేయాలన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న బాధితుల ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గోదావరి వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కిషోర్, సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కురాకుల బాబురావు, సోడే అనిత, సోడే తను తదితరులు పాల్గొన్నారు.

బంద్ (1వ పేజీ తరువాయి)

పనులు బేరింగ్ రీప్లేస్మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు (బ్లాకు) ఈనెల 21వ తేదీ 22వ తేదీ 23వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10:00 నుండి రాత్రి 08:00 వరకు పొడి గించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్యటించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

టోకరా (1వ పేజీ తరువాయి)

వస్తుందని కొంత మంది ఒకరికి తెలియకుండా ఒకరు బెల్లంకొండ సత్యనారాయణకు అప్పులిచ్చామని, చిట్టి పాడుకున్నా డబ్బుఇవ్వలేదని పలువురు మహిళలు సైతం వాపోతున్నారు. పరారైన బెల్లంకొండతో భార్య కూడా వెళ్లిపోయిందని, బాకీల వారు వేధిస్తున్నారని, భయంతో పూరు వదిలి వెళ్లిపోతున్నామని ఒక ఉత్తరం వ్రాసి వెళ్లిపోయారని సమాచారం. ఇంటి తాళం వేసి ఉందని ఇంట్లోకి వెళితే మరికొన్ని విషయాలు తెలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఊరువదిలి పోయిన బెల్లం కొండ కు ఇద్దరు కుమారులుండగా ఒకరు లండన్, మరొకరు హైద్రాబాద్లో ఉద్యోగాలు చేస్తున్నారని సమాచారం.

గోదావరి (1వ పేజీ తరువాయి)

గోదావరి సమాచారం ఎప్పటికప్పుడు తెలియ జేస్తూ అప్రమత్తం చేస్తున్నారు.

సామాగ్రి తరలింపు

వరద ఇంకా పెరిగే అవకాశం ఉందనే సమాచారంతో ముంపు గ్రామాల ప్రజలు వారి సామాగ్రిని మెరక ప్రాంతాలకు తరలిస్తున్నారు. గతంలో ఊహించని వరద వలన ప్రధాన రహదారులు ముంపునకు గురవడంతో కట్టుబట్టలతో స్థానికులు బయటపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితి ఏర్పడకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతూ అధికారులు ముంపు గ్రామ ప్రజలను తరలిస్తున్నారు. ఎడతెరిపిలేని వర్షం సామాగ్రి తరలించడానికి ఇబ్బంది కలిగిస్తున్నది. తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని సమాచారంతో మండలంలోని ముంపు ప్రాంతంలోని వందల కుటుంబాలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.

మహాసభలు (1వ పేజీ తరువాయి)

భూపంపిణీ, డీఫారెస్టు భూముల పంపిణీ,సిఎడి భూ పోరాటాలు, ఎల్.జీ.పాడు భూములు పంపకాలు, కాళీపట్నం జమీందారి భూముల పంపకం, తాడేపల్లిగూడెం విమానాశ్రయం భూములు పంపిణీ అంశాలు నాయకులు ప్రస్తావించిన సందర్భాల్లో నాటి తరం పట్టణ వాసులు టీ స్టాళ్లు, వీధి కూడళ్లు, వీధి విక్రేతలు దుకాణాల వద్ద చర్చించుకోవడం కనిపించింది. ప్రజానాట్యమండలి కళాకారులు ఎర్రజెండా ప్రాధాన్యతను తెలియజేసే ఆలపించిన గేయాలు సభికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. రెండవ రోజు జరిగిన ప్రతినిధుల సభను ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం, కార్యకర్తలపై ఉన్న బాధ్యతను, జిల్లా,రాష్ట్ర మహాసభలు అనంతరం చేపట్టాల్సిన కార్యాచరణపై ఆయన రోడ్ మ్యాప్ ఇచ్చారు. గ్రామస్థాయి నుంచి సచివాలయాల కేంద్రంగా పార్టీని బలోపేతం చేయాలని ముప్పాళ్ల సూచించారు. జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రెండు రోజులు జరిగిన మహాసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి.

సవాళ్లు (1వ పేజీ తరువాయి)

కేంద్రం నుంచి రాష్ట్రానికి కేటాయించిన ఎలక్ట్రికల్ బస్సులు రాకపోవడం తదితర సమస్యలు పెను సవాలుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పథకానికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయొచ్చు కానీ పైన అనుకున్న మౌలిక సదుపాయాల విషయమై తీవ్రంగా శ్రమించాల్సి ఉంది. ఉదాహరణకు రాజమండ్రి ఆర్టీసీ రీజియన్ పరిధిలో నాలుగు డిపోలున్నాయి. అవి కొవ్వూరు, నిడదవోలు, రాజమండ్రి, గోకవరం డిపోలు ఉన్నాయి. ఈ డిపోలలో మొత్తం 286 బస్సులున్నాయి. ఈ బస్సులు సుమారు 65% వరకు సరిపోతున్నా ఇంకా 35 శాతం బస్సులు అవసరం అవుతాయి. కండక్టర్లు, డ్రైవర్ల కొరత మరొక ఇబ్బందిగా చెప్పవచ్చు.

సిబ్బంది కొరత

మౌలిక సదుపాయాల ఏర్పాటు దిశలో ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి వారికి కండక్టర్ విధులు కూడా అప్పచెపుతున్నారు. ఆయా డిపోల వారీగా తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు. హెవీ వెహికల్ లైసెన్స్ ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకుని ఎంపికైన తర్వాత వారికి మూడు రోజుల శిక్షణ అనంతరం ఆర్టీసీ బస్ డ్రైవర్లుగా నియమిస్తారు. ఎక్స్ప్రెస్ సర్వీస్ లో ప్రస్తుతం ఉన్న సీట్లను పెంచి ప్రయాణికుల సౌకర్యానికి మరింత వెసులుబాటును కల్పిస్తున్నారు. ఉదాహరణకు ఎక్స్ప్రెస్ సర్వీస్ లో గతంలో 35 సీట్లు ఉండేవి. ఇప్పుడు అవి కాస్త 55 సీట్లకు పెంచుతున్నారు. దీంతో ప్రయాణికుల రద్దీ కొంతమేర తగ్గుతుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

ఆదాయ మార్గాలను వెతుకుతూ బిజీగా ఉన్న అధికారులు

స్త్రీ శక్తి పథకం అమలుకు ఆర్టీసీ అదనపు ఆదాయాన్ని సమకూర్చవలసి ఉంది. దీంతో ఇప్పటివరకు ఆయా డిపోల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చి కొంతమేర అదనపు ఆదాయం పొందవచ్చు అన్నది ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులు భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రానికి రావలసిన ఎలక్ట్రికల్ బస్సులు కూడా తొందరగా రప్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. ఇప్పటికే జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులు లేకపోవడంతో వారు మండల కేంద్రాలకు చేరుకుని అక్కడ నుంచి ఉచిత ప్రయాణ బస్సులను ఎక్కుతున్నారు. 2003 నాటికి సుమారు మూడు వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఆర్టీసీ కార్పొరేషన్ నడిచింది. ఆ తర్వాత ఆర్టీసీ ఉద్యోగస్తులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించడంతో డిపోల పరిధిలో కొంతమేర ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందడంతో తీవ్ర లోటు బడ్జెట్ నుంచి కొంత ఉపశమనం లభించినట్లు ఆర్టీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో మరమ్మతులకు గురైన ఆర్టీసీ బస్సులు డిపోలలో మూల పడి ఉన్నాయి. వీటి మరమ్మతులకు కావలసిన విడిభాగాల అవసరతను డిపో మేనేజర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా అంతగా స్పందన ఉండేది కాదు. ఇప్పుడు ఈ పథకం అమలు తర్వాత బస్సులు నడవడానికి అవసరమైన విడిభాగాలను త్వరగా పంపించే ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. లేదంటే సర్వీసులు తగ్గి ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో అధిక వర్షాలు పడటంతో గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతగా ఉంచేలా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని లింగపాలెం

డిప్యూటీ ఎంపీడీవో సుందరి ఆదేశాలు ఇచ్చారు.వరుసగా పడుతున్న వర్షాల వల్ల చెత్తను తొలగించలేని పరిస్థితులు నెలకొన్నాయని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారటంతో గ్రామాలలో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈమె మండలంలోని పలు పంచాయతీల్లో పర్యటించారు. వర్షాల వల్ల చెత్త తీయటానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని ఇప్పుడు పేరుకుపోయిన చెత్తను తీసి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. చెత్తను తొలగించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపవద్దని సూచించారు. ఎడతెరిపిలేని వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, గ్రామాలలో పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దరిచేరవని తెలిపారు. ప్రతి పంచాయతీలో బ్లీచింగ్ చల్లాలని ఆదేశాలు ఇచ్చారు. తాగునీటిలో క్లోరినేషన్ చేయించాలని కోరారు. గ్రామాలలో పరిశుభ్రతపై జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను గ్రామస్థాయిలో అమలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు.

గణేష్ ఉత్సవాల్లో మార్గదర్శకాలు పాటించాలి

విశాలాంధ్ర- భీమడోలు: భీమడోలు సర్కిల్ పరిధి గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించు కోవాలని భీమడోలు సీఐ యుజె విల్సన్ అన్నారు.

మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే కమిటీలు పోలీస్ స్టేషన్ వద్ద అనుమతులు తీసుకోవాలని, అశ్లీలతకు దూరంగా వేడుకలు నిర్వహించుకోవాలని, ట్రాఫిక్కు అంతరాయం లేకుండా కమిటీలు తగుజాగ్రత్తలు పాటించాలని, పోలీస్ మార్గదర్శకా లను పాటించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

విశాలాంధ్ర-భీమడోలు: దోమలతో అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నిర్మూలన సాధ్యపడుతుందని ఏలూరుజిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు అన్నారు. మంగళవారం గుండుగొలను పీహెచ్సీ పరిధి భీమడోలు అర్జావారి గూడెంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై స్థానికు లకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి

ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందుతా యన్నారు. ప్రజలు వారాల పైబడి తొట్లలో నీళ్లు నిల్వ ఉంచరాదని, డ్రమ్ముల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండరాదని, నీటి నిల్వ ప్రాంతాల్లో మూతలు పెట్టుకోవాలని, ఇంటి పరిసరాలు వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు కుండ పెంకులు, పగిలి పోయిన ప్లాస్టిక్ వస్తువులు చెత్త బండిలో వెయ్యాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. నీటి నిల్వ ప్రాంతాలలో ఎబేట్ ద్రావణం పిచికారి చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాళీపట్నం గ్రామ కంఠం భూములపై సర్వే జరపాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: కాళీపట్నం గ్రామ కంఠం భూములు సర్వేపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఛాంబర్లో జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ

కాళీపట్నం గ్రామ ఎస్టేట్ భూములకు సంబంధించి గ్రామ కంఠం పరిధిలో పాత రికార్డు ప్రకారం ఏ విధంగా ఉన్నది, ప్రస్తుత భూ పరిస్థితి ఏ విధంగా ఉన్నది సర్వే చేసి ఒక నివేదికను అందజేయాలని ఆదేశించారు. గ్రామ కంఠం భూముల్లో ప్రభుత్వ ఆస్తులను గుర్తించి వాటికి ప్రత్యేక సర్వే నెంబర్లు కేటాయించాలన్నారు. ముందుగా రెవెన్యూ గ్రామమైన కాళీపట్నం పరిధిలో ఉన్న జగన్నాథపురం, కోమటి తిప్ప, గ్రామాలలో సర్వే చేపట్టాలన్నారు. అవసరం మేరకు అదనంగా సర్వేయర్లను వినియోగించుకొని ఈ సర్వేను సత్వరమే పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీఓ, తహసిల్దార్ లకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ దాసి రాజు, తహసిల్దార్ రాజ్ కిషోర్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సి హెచ్ రవికుమార్, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లేందుకు ద్వారకాతిరుమల మండల సమితి సిద్ధమైంది. ఈనెల 23వ తేదీ నుంచి 25 వరకు మహాసభలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఐ ద్వారకా

తిరుమల మండల కార్యదర్శి గోలిమే బాలయేసు ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండల గ్రామాల్లో మహాసభల నిర్వహణపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల యేసు మాట్లాడుతూ ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు, సన్న, చిన్న కారు రైతాంగం, చిన్న చిన్న షాపుల యజమానుల తరపున మహాసభలో వారి సంక్షేమం కోసం చర్చించి అనేక అంశాలపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యడ్లపల్లి రమేష్, కొప్పుల రామకృష్ణ, గొల్లగూడెం ప్రసాద్,ఎడ్లపల్లి లక్ష్మి, ఏపూరి ప్రసాద్, ఏపూరి వెంకన్న, ఏపూరి భూలక్ష్మి, శ్రీకాకుళపు సత్యవతి, నల్లటి గంగరాజు, కొత్తపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించండి

విశాలాంధ్ర -ముసునూరు: మండలంలోని పాఠశాలల్లో పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి వి ఎస్ సుబ్బారావు ఆదేశించారు.

బుధవారం గోపవరం గ్రామంలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని తెలిపారు. అనంతరం ఫార్మేటివ్ అసెస్మెంట్ ఎగ్జామ్స్ అమలు తీరును, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలోని టాయిలెట్ల పరిశుభ్రత పట్ల ఆరా తీస్తూ వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.

అదనపు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: గత సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కువ సమయం ఓటింగ్ కొనసాగిన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అవసరమైన చోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబితా సవరణ, అదనపు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఎక్కువ సమయం పోలింగ్‌ను నిర్వహించాల్సి వచ్చిందని, ఇటువంటి విషయాలపై ప్రత్యేక దృష్టిసారించా లన్నారు. పోలింగ్ ఎక్కువ సమయం జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఎక్కువ సమయం పట్టడానికి కారణాలను విశ్లేషించడంతోపాటు, అవసరమైనచోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో తప్పొప్పులకు తావు లేకుండా ఎప్పటికప్పుడు ఫారం - 6, 7, 8 క్లెయిమ్ లను పరిష్కరించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించుటతోపాటు, ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, టీడీపి ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, బిజెపి ప్రతినిధి కే.రవికుమార్, సిపిఎం ప్రతినిధులు జేవిఎన్ గోపాలన్, కె.గోపాలన్, జె.ఎస్.పి ప్రతినిధి జై శివ పాల్గొన్నారు.

చదువుకు చేయూత

విశాలాంధ్ర - నరసాపురం: పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రం వారు చిన్నమామిడిపల్లికి చెందిన కేతినీడి ప్రణవి నాగశ్రీ చదువుకు బుధవారం ఆర్థిక చేయూత అందజేశారు. ప్రణవి పట్టణంలోని భాష్యం స్కూలులో తొమ్మిదవ తరగతి చదువుతున్నది. స్కూలు ఫీజు కట్టడానికి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రం వారిని ఆర్థిక సహాయం చేయమని కోరారు. సానుకూలంగా స్పందించి స్కూలు ఫీజు నిమిత్తం రూ. 38,000 విద్యార్థిని తల్లి ప్రసన్నకు అందజేశారు.

కార్యక్రమంలో సాంస్కృతిక కేంద్ర కోశాధికారి బాబుశ్రీ, గురు సహస్ర అవధాని డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్, సాంస్కృతిక కేంద్ర సభ్యులు నీలవేణి పాల్గొన్నారు.

మాకు పించన్ ఇప్పించండి

లబ్ధిదారులు ఎంపీడీవోకువినతి

విశాలాంధ్ర- ఉంగుటూరు: పెన్షన్ వెరిఫికేషన్‌లో తమకు అన్యాయం జరిగిందని, పెన్షన్ అందుకునేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పలువురు లబ్ధిదారులు ఉంగుటూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్‌కు దరఖాస్తులు అందజేశారు. బుధవారం 40 మంది పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పెన్షన్‌కు సంబంధించి వైద్య పరీక్షలు చేయిస్తామని, వాటిని ఎప్పుడు చేస్తారనే రోజును ముందుగానే సమాచారం ఇస్తామని ఎంపీడీవో తెలిపారు. వచ్చిన దరఖాస్తుదారులను కార్యాలయంలో లబ్ధిదారులకు కుర్చీ వేసి వారి సమస్యలను విన్నారు.

చిన్నారులకు అభినందనలు

విశాలాంధ్ర -భీమవరం: సృజనాత్మక ఆవిష్కరణలకు చిన్న వయసులోనే బీజం పడటం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. గుట్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు కె. కుమార్, వి.మౌనిక కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రదర్శించిన ప్రాజెక్టులకు కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం హైస్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.సత్యవాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు ఒకేషనల్ శిక్షకులను,

విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రేసమ్మకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి మండలం పాత చింతలపూడి గ్రామ సీపీఐ కార్యదర్శి ముళ్ళగిరి నాగేశ్వరరావు మాతృమూర్తి ముళ్ళగిరి గ్రేసమ్మ చిత్రపటానికి బుధవారం పాత చింతలపూడిలో సీపీఐ నాయకులు, ప్రజాసంఘాల

నాయకులు పుష్పాలు వుంచి నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో గ్రేసమ్మ మృతి చెందింది. ఆమె మరణం నాగేశ్వరరావు కుటుంబానికి తీరనిలోటు అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆమె మరణానికి తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రేసమ్మ మృతికి సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు, తొర్లపాటి బాబు, పి. కిషోర్, గంధం అంజమ్మ, తొర్లపాటి రాజు, ముళ్ళగిరి నాగేశ్వరరావు తదితరులు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు.

శిక్షణలో నిమగ్నమైన జనసేవాదళ్ కవాతు

విశాలాంధ్ర - వేలేరుపాడు : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలో భారీ స్థాయిలో నిర్వహించే ఎర్ర కవాతులో భాగంగా జనసేవాదళ్ కవాతు బుధవారం శిక్షణలో నిమగ్నమైంది. బంధం అర్జున్, పిట్ట వీరయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు రాష్ట్ర మహాసభల్లో నిర్వహించే కర్తవ్యంపై సుదీర్ఘంగా శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు జనసేవాదళ్ ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. రాష్ట్ర మహాసభలలో ప్రత్యేక ఆకర్షణగా జనసేవాదళ్ కవాత్ ఉండాలని శిక్షకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. కిషోర్, మండల కార్యదర్శి బాడిశ రాము, నాయకులు కారం దారయ్య, పిట్ట ప్రసాద్, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ఒంగోలులో ఈ నెల 23వ తేదీ నుండి జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి కారం దారయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు పిలుపు నిచ్చారు. బుధవారం స్వర్ణ వారి గూడెం పంచాయతీ నిర్వాసిత గ్రామమైన కన్నాయి గుట్టలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. పోలవరం నియోజకవర్గం నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి

వచ్చి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోడియం వెంకటేశ్వరరావు, మిరియాల లక్ష్మణరావు, మిర్యాల నాగరాజు, ఏఎస్ఎఫ్ నాయకురాలు కారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర-ఉంగుటూరు : దోమల నివారణకు కలుషితమైన నీటి వినియోగాన్ని నివారించాలని పుల్ల పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో పుల్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం జరిగింది. దోమ కాటుతో వచ్చే వ్యాధుల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

108కు చోటేది?

విశాలాంధ్ర – ఉంగుటూరు : ఉంగుటూరు పంచాయతీ కార్యాలయం సమీపంలో 108 వాహనం రోడ్డు పక్కన దర్శనమిస్తున్నది.

ఆ వాహనానికి షెడ్డు లేక వానకి తడుస్తూ, ఎండకి ఎండుతూ ఉంటోంది. ఈ విషయమై వాహన సిబ్బందిని అడగగా బాధిత రోగులను చేరవేస్తూ ఆరోగ్య రక్షగా నిలుస్తున్న 108కి షెడ్ లేదన్నారు. వాహనాన్ని కాపాడుకోవడానికి అనువైన చోటు ఏర్పాటుకు ప్రజా ప్రతి నిధులు, అధికారులు పూనుకోవాలని కోరారు. గతంలో 108 వాహనం జాతీయ రహదారి పక్కన షెడ్డులో ఉండేది. వైసీపీ ప్రభుత్వం హయాంలో అక్కడ సచివాలయం భవనం నిర్మించ దంతో 108 షెడ్డును తొలగించటం తెలిసిందే. 108 సిబ్బందికి మాత్రం గ్రామపంచాయతీ వారు ఒక రూమ్ కేటాయించారు. వారు అక్కడే బస చేస్తున్నారు. ఏ నిమిషంలో ఎప్పుడు ఫోన్ వచ్చినా వెళ్లడానికి 108 సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.

షేడ్ సంస్థ విరాళం అభినందనీయం

విశాలాంధ్ర – నరసాపురం :సీసీ కెమెరాల ఏర్పాటుకు షేడ్ సంస్థ విరాళం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.

నరసాపురం పోలీసు శాఖకు సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తం రూ. 1.50 లక్షల విరాళాన్ని షేడ్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర కన్సల్టెంట్ పి.డి. సుధీర్ కుమార్ బుధవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చేతుల మీదుగా పోలీసు శాఖకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్పర్సన్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, సీఐలు యాదగిరి, జి. దుర్గా ప్రసాద్, పీడీ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర– ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో పింఛన్ కోల్పోయిన దివ్యాంగులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఉంగుటూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని, గతంలో పింఛన్ పొందిన సర్టిఫికెట్, దివ్యాంగుల పాత , కొత్త సదరం సర్టిఫికెట్స్‌తో ఆధార్ కార్డు జత చేయాలన్నారు. దరఖాస్తు చేసిన వారికి మరలా నోటీసు వస్తుందని, అందుబాటులో ఉండాలన్నారు.

పాలకోడేరులో ర్యాలీ

విశాలాంధ్ర– పాలకోడేరు : ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆడ అనాఫిలస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ గుర్తించిన రోజును ప్రపంచ దోమల దినోత్సవం గా పాటిస్తున్నట్లు తెలిపారు. దోమలు వ్యాపించకుండా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ప్రతి ఒక్కరూ అప్రమత్తమై ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమించాలన్నారు. దోమకాటు బారిన పడకుండా దోమతెరలు వాడాలని, ఇండ్లలో దోమల మందు పిచికారి చేయడం వల్ల దోమల వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. అవగాహన కార్యక్రమంలో మరొక వైద్యాధికారి డాక్టర్ స్వర్ణ నిరంజని, సిహెచ్ఓ సత్యనారాయణ, పిహెచ్ఎన్ కుమారి, హెచ్ వి అమ్మాజీ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

విశాలాంధ్ర–టి నరసాపురం: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. మక్కినవారి గూడెం గ్రామంలోని ఏ ఐ టియుసి కార్యాలయంలో టి నరసాపురం మండల విస్తృత స్థాయి సమావేశం సీపీఐ జిల్లా సమితి సభ్యులు బిఎన్ సాగర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. జాతీయస్థాయిలో బీజేపీ తీవ్రమైన అపఖ్యాతిని మూటగట్టు కుందని అన్నారు. ధర్మస్థల్ ఫైల్స్ ఓట్ల కుంభకోణం బీజేపీని ప్రజల మధ్య ధోషిగా నిలబెట్టిందన్నారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కి కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చకుండా సూపర్ సిక్స్ పథకాలను నీరుగార్చు తుందన్నారు. సీపీఐ భారత దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతవార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 23 నుంచి ఒంగోలులో

జరుగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం జిల్లా నుంచి అధిక సంఖ్యలో బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయడానికి మండలంలో ఉన్న కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కారం ధారయ్య, సీపీఐ మండల కార్యదర్శి కొండముచ్చు శ్రీనివాసరావు, మల్లెల సత్యనారాయణ ,తాడిగడప జయరాజు, ముసునూరి కృష్ణారావు, మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు స్టీలు గ్లాసుల పంపిణీ

విశాలాంధ్ర–ఏలూరు: ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండవల్లి శాఖ ఆధ్వర్యంలో మండవల్లి లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు గుడివాడ గణేష్ మాట్లాడుతూ సమాజ హితమే మానవత అభిమతం అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి హాని కలగడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని, ఇవి జంతువులకు హాని కరంగా ఉంటాయని తెలిపారు. ప్లాస్టిక్ కాల్చడం వలన వాతా వరణం కలుషితం అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్లాస్టిక్ గ్లాసులకు బదులు స్టీల్ గ్లాసులు వాడేలా

చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మంచినీళ్లు తాగేందుకు ప్రత్యేకమైన గ్లాసులు అందించినట్లు తెలి పారు. ప్లాస్టిక్ నిర్మూలించి పర్యా వరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధాబత్తుల విజయ్ కుమార్, ముళ్ళపూడి సత్తిబాబు, బొల్లంపల్లి కృష్ణారావు, కూనపురెడ్డి కోటేశ్వరరావు, పరిసే కిన్నె బాబు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

దిలీప్ కుమార్ కడలికి డాక్టరేట్

విశాలాంధ్ర –భీమవరం: శ్రీవిష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ దిలీప్

కుమార్ కడలి “అనలైజింగ్ క్రైమ్ డేటా యూజింగ్ ఇంటెలిజెన్స్ అప్రోచెస్” అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పిహెచ్‌డి పట్టా పొందారు. డాక్టర్ ఎం.చంద్ర నాయక్, డాక్టర్ ఆర్.ఎన్.వి. జగన్ మోహన్ పర్యవేక్షణలో సమర్పించిన సిద్ధాంత వ్యాసంకు గాను ఒడిశాలోని గుణుపూర్ జిఐఇటి విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారు. నేర పరిశోధనలలో ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు ఆప్టిమైజేషన్‌ను మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గేమ్ థియరీ మరియు న్యూట్రోసోఫిక్ లాజిక్‌ను సమగ్రపరిచినందుకు డాక్టర్ అందుకున్నట్లు ప్రొఫెసర్ దిలీప్ కుమార్ కడలి తెలిపారు. ప్రిన్సిపాల్, డైరెక్టర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ప్రొఫెసర్ దిలీప్ కుమార్ కడలి ను అభినందించారు.

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **Hon'ble the special Judge for speedy Trial of offences under protection of children for sexual offence act court** విజయవాడ వారి **SC No.68/2019, CR No.523/2014, U/S 12 of POCSO** పటమట **P.S.** కేసులో ముద్దాయి అయిన **పసుపులేటి పవన్ @ పండు, తండ్రి వెంకటేశ్వరరావు,** వయస్సు 26సం॥లు, కాపు, పదమర స్ట్రీట్, గాంధీగ్రౌండ్స్, ఏలూరు అనువారు **Hon'ble Court** నందు వాయిదాలకు హాజరు అగుటకు విఫలం అయినందున సదరు ముద్దాయిని కోర్టువారు ప్రకటించబడిన నేరస్థుడిగా పరిగణించినారు. కావున నెలరోజుల లోపు కోర్టుకు గాని లేదా పటమట **P.S.**కు గాని లొంగిపోవలసిందిగా తెలియపర్చుటమైనది. మరియు సదరు ముద్దాయి ఆచూకీ తెలిసిన వారు పటమట **P.S.** నందు **SHO** గారికి తెలియపరచవలసిందిగా కోరడమైనది.

Station House Officer
Patamata P.S.

Cell : 9440627036, 7794897770

పోటెత్తిన గోదావరి

ఆందోళనలో కుక్కునూరు
భద్రాద్రిలో మొదటి ప్రమాద హెచ్చరిక

విశాలాంధ్ర – ఏలూరు : ఎగువున,దిగువున విస్తారంగా కురుస్తున్న కుండపోత వర్షాలతో గోదావరికి వరద పోటెత్తింది. పరవళ్లు తొక్కి ప్రవహిస్తోంది. కుక్కునూరు – దాచవరం గ్రామాల మధ్య ఉన్న

గుండేటివాగు వంతెనపై వరద ఉధృతి కొనసాగుతున్నది. సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గొమ్ముగూడెం వరద బాధితులు దాచవరంలోని పునరావాసకేంద్రానికి తరలివెళ్లారు. భద్రాచలం వద్ద గోదావరి మొదటి ప్రమాద స్థాయి హెచ్చరిక 43 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది.రెండో ప్రమాద హెచ్చరిక దాటే అవకాశం ఉన్నట్లు అధికార యంత్రాంగం చెబుతున్నారు. కుక్కునూరు మండల ప్రజలు వరద చుట్టుముట్ట దంతో ఆందోళన చెందుతున్నారు. వరద పట్ల అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసు శాఖాధికారులు హెచ్చరించారు.

ప్రపంచ శాంతి కోరుతూ ర్యాలీ

విశాలాంధ్ర–తాడేపల్లిగూడెం :మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ శాంతి కోరుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జి. వి. మాల్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు సాగింది. పట్టణ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా

పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు జనపనేని రాజేంద్ర కుమార్, సెక్రెటరీ మిరియాల కిశోర్, ట్రెజరర్ ఎర్ర ఆంజనేయులు, గట్టిం సింధు, జంగా రామ్ రాయ్ , యెగ్గిన శరత్ బాబు, చేకూరి బంగార్రాజు, బురిడి సతీష్, ఎల్ఐసి పాండురంగారావు , బి. హరి కుమార్, కర్రి రాజారావు, జె. రామ కృష్ణ, సాయి మోహన్,కె. కృష్ణ కాంత్, పి.కుమార స్వామి, బి.అరుణ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో యూజీ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర – గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నుండి యూజీలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు.

కళాశాలలో బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్,కోర్సులు ఉన్నాయని ఆమె తెలిపారు. కళాశాలలో ఆధునిక వసతులతో పాటు అత్యంత అనుభవం కలిగిన అధ్యాపకులు ,నాణ్యమైన విద్య, విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకో నున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం సీట్లు పరిమితం కావున విద్యార్థులు త్వరితగతిన కార్యాలయంలో సంప్రదించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 7901056668.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర – గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్మయి, డాక్టర్ కమతం ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్మయి మాట్లాడుతూ

పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట వలన నీరు నిలవ లేకుండా చూసుకోవచ్చన్నారు. దీని వలన మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. డాక్టర్ కె.ఓంకార్ నాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఎప్పటికప్పుడు కాచి చల్లార్చిన మంచినీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ జాలాది విల్సన్ బాబు, ఎం. బాలమురళీకృష్ణ, పద్మజ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల సాధన కోసం కృషి

విశాలాంధ్ర - గోపాలపురం : జిల్లా అర్ధ గణాంక ఉద్యోగుల సంఘం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా జోడాల వెంకటేశ్వరరావు, సెక్రటరీగా డి. భగవాన్దాస్, ఉపాధ్యక్షుడిగా కే. ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా బండి నీలిమ, ట్రెజరర్ గా జి. అనిల్ ప్రసన్నకుమార్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణమునందు జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన జోడాల వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని సహాయ మరియు ఉప గణాంక అధికారుల సమస్యల పట్ల పోరాటం చేసి సమస్యల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గోపాలపురం ఏఎస్ఓగా పనిచేస్తున్న జోడాల వెంకట్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల సంయుక్త ఆ శాఖ సంచాలకులు ఎల్ అప్పలకొండ, ఉపగణాంక అధికారులు సూర్యనారాయణ, విజయ్ కుమార్, శ్యాం ప్రసాద్, జయ భారతి, హరికృష్ణ అభినందనలు తెలియజేశారు. 2025 నుండి 28 వరకు ఉండే ఈ కార్యవర్గం జిల్లా ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించాలని సహాయ గణాంక అధికారులందరూ కోరారు.ఎన్నికలలో పాల్గొన్న జిల్లా కార్యవర్గం అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

ఫోటో రైట్ అప్ జి పి ఎం 01 : జిల్లా అర్ధగణాంక శాఖ నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన జోడాల వెంకటేశ్వరరావు తదితరులు ఎన్నిక పత్రాన్ని చూపిస్తున్న దృశ్యం. విజ్ఞప్తి.... వార్త తప్పకుండా ప్రచురించగలరు

జనసేనానిగా సత్తిబాబు

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులుగా కంబాల సత్తిబాబు నియమితులయ్యారు. గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దేవరపల్లి జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు కూడా నియమితులయ్యారు. గ్రామ గౌరవ అధ్యక్షులుగా పసుపులేటి శివ నాగ ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షునిగా కంబాల సత్తిబాబు, ఉపాధ్యక్షుడిగా కొడమంచిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా సూరిశెట్టి బాలు, జాజిమొగ్గల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా అడబాల మణికంఠ, తంగెళ్ల గంగాధర్ కోశాధికారిగా ఆకుల వీర్రాజు, రైతు విభాగంలో దుగ్గిన గంగాధర్ , పి దుర్గాప్రసాద్ కార్మిక విభాగంలో సుబ్రహ్మణ్యం , నిజం పూడి నాగరాజు సోషల్ మీడియాకు మాదాల సుందర్ సింగ్ , మాటూరి నాని , పోగ్రామ్ కమిటీ కి గంటా సురేష్ ఎన్నికయ్యారు. గ్రామ యూత్ కమిటీ కూడా ఏర్పాటు అయింది. ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి పార్టీ మరింత బలోపేతం చేయటానికి పార్టీని మరింత ప్రజలలోనికి తీసుకెళ్ల దానికి కొత్త కమిటీలు కార్యకలాపాలు మరింత వేగవంతం చేయాలని అన్నారు. నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపట్టి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చప్పటి శివ నాగ ప్రసాద్, గంగాడ నాని, అని శెట్టి గంగరాజు, కాజా మొహిద్దిన్ ,రమేష్ , మాధవరపు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కార్యకర్తలు నూతన కమిటీని అభినందించారు.

రైతుల అభివృద్ధికి కృషి

పిఎసిఎస్ అధ్యక్షులు మట్టపర్తి చంద్రరావు

విశాలాంధ్ర - నిడదవోలు : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులకు సకాలంలో అందజేసి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని కోరుమామిడి సొసైటీ నూతన అధ్యక్షులు మట్టపర్తి చంద్రరావు అన్నారు. నిడదవోలు మండలం కోరుమామిడి లోని ది.కోరుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి డిస్ట్రిబ్యూటీ కమిటీ ప్రెసిడెంట్ బూరుగుపల్లి శ్రీనివాసరావు. మండ లం టీడీపీ అధ్యక్షులు వెలగన సూర్యారావు ,జనసేన మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, నిడదవోలు మండల టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజమండ్రి నగరంలో మార్వాడీలు అంతర్భాగం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమండ్రి నగరంలో మార్వాడీలు అంతర్భాగమని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేసారు. బుధవారం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్వాడీ గో బ్యాక్ నినాదంపై ఆయన స్పందించారు. ఈ నగరం ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నా, సేవా కార్యక్రమాలు ఇతోధికంగా జరుగుతున్నా అందులో తప్పనిసరిగా రాజస్థానీ మార్వాడీలు, జైన్స్ పాత్ర తప్పకుండా ఉందనేది అందరూ ఒప్పుకోవాల్సిన అంశమని అన్నారు. అలాంటి వారి మనోభావాలు దెబ్బతినేలా ఎవరూ మాట్లాడ్డం సరైన విధానం కాదని ఆయన స్పష్టం చేసారు. మార్వాడీలు స్వేచ్ఛగా ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చని, మా కుటుంబ సభ్యులు లాంటివారని, పైగా ఎన్నికల్లో కూటమికి అండగా నిలిచారని ఎమ్మెల్యే వాసు అన్నారు. మార్వాడీలకు, జైన్స్ కి కూటమి పక్షాన అండగా ఉండి, రక్షణగా ఉంటామని తెలిపారు. వారికి రక్షణ కవచంగా కూటమి ఉంటుందని స్పష్టమైన హామీ ఇస్తున్నామన్నారు. మార్వాడీలు మాతో సమానంగా కూర్చుని చర్చించే అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మార్వాడి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పదవిని మదన్ సింగ్ రాజ్ పురోహిత్ కి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వాసుపత్రి కమిటీలో నలుగురు సభ్యులకు గాను ఒకరు బిజెపి, ఒకరు జనసేన, ఇద్దరు టిడిపి నుంచి ఇచ్చామని, టిడిపి నుంచి ఇచ్చిన ఇద్దరిలో అనూప్ జైన్ ఒకరని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

పేదోడికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ నిధులు

విశాలాంధ్ర - సీతానగరం : పేదోడికి ఆర్థిక బరోసా సిఎమ్ఆర్ఎఫ్ నిధులు అని టీడీపీ రాజానగరం నియోజకవర్గ ఇంచార్జి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. బుధవారం సీతానగరం మండలం ఇనుగంటివారిపేట, చినకొండేపూడి, కాటవరం గ్రామంలో సుమారు మూడు లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ది దారులకు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అందచేశారు. అనంతరం చినకొండేపూడి గ్రామ సొసైటీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు అయినా కాండ్రు శేఖర్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరి ఒకరు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ పేదోడికి సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం కొండంత అండగా ఉంటుంది అని అన్నారు. అలాగే టీడీపీ పార్టీ దసబ్దాల కాలంగా ప్రజ క్షేత్రంలో అనేక ఒడిదుడుకులు పట్టుకుని ప్రజలకు సేవ అందిస్తుంది అంటే కాండ్రు శేఖర్ లాంటి ఎందరో నాయకులు, కార్యకర్తలు నిస్వార్థ సేవలు కారణ మని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చిట్టూరి రంగారావు, బిక్కిన సతీష్, కందుల బాబు, సొసైటీ డైరెక్టర్లు పప్పుల సురేష్, పద్మ నాభం, కాండ్రు శ్రీనివాస్, గండు గోపి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో వాతావరణానికి మేలు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా వాతావరణానికి మేలు జరుగుతుంది అని ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ బొర్రా తాతారావు అన్నారు. బుధవారం మండలంలోని కాటవరం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా కలుగు ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ శాఖ ,ప్రకృతి వ్యవసాయ విభాగం గ్రామ రైతులకు వరిలో నీటి యాజమాన్యం, ఆరుతడి వ్యవసాయ విధానం ద్వారా 30 శాతం నీరు ,25 శాతం విద్యుత్ శక్తి ఆదా అవు తుందని అన్నారు. అలాగే వాతావరణ ముప్పు కలిగించే మీథేన్ గ్యాస్ విషవాయువు 50 శాతం తగ్గ దంతో పాటు తెగుళ్ల బెడద చాలా వరకు తగ్గుతూ పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుం దని అని అన్నారు. ఎరువులు బదు లుగా డ్రోన్ ఉపయోగించి ద్రావణాలు, చేప బెల్లం వంటి ద్రావణాలు వాడి పురుగులు, తెగుళ్ల బాధనుండి పంట లను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆఫ్ ఏ కృపావతి, ఎమ్ టి వరలక్ష్మీ, సిబ్బంది శ్రీనివాస్, తేజ, సీత వెంకటేశ్వరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సత్తిరాజుకు స్పెషల్ జ్యూరీ అవార్డు

విశాలాంధ్ర - దేవరపల్లి : మండలంలోని సంగాయగూడెం గ్రామానికి చెందిన సామాజిక విశ్లేష కులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజుకు విశ్వజనని ఫౌండేషన్ బుధవారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో విశ్వజనని సేవారత్న, స్పెషల్ జ్యూరీ అవార్డునిచ్చి ఘనంగా సత్కరించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా, విద్యార్థులను అనేక అంశాల్లో మోటివేట్ చేయడం, ప్రతిభా పాటవ పరీక్షలను నిర్వహించి వారిలో నిద్రాణమైన ప్రతిభను వెలికి తీయడంలో సుంకవల్లి సత్తిరాజు విశేషంగా కృషి చేసారు. అన్నదాన కార్యక్రమాల ద్వారా వృద్ధులకు, అనాథలకు క్షుద్భాధను తీర్చడంలో అనిర్వచనీయమైన పాత్ర నిర్వహించారు. మారుతున్న ప్రపంచ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని భావి పౌరులను చైతన్య పరచడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలకు అవగాహన కలిగించడంలో సత్తిరాజు చేసిన కృషి అనిర్వచనీయం. నిజాయితీ, విలువల పట్ల నిబద్ధత పాటించి పలువురి ప్రశంసలను పొందిన సుంకవల్లి సత్తిరాజుకు అవార్డును ప్రధానం చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సినీ, టి.వి కళాకారులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - గోపాలపురం : 33/11 కె.వి. జగన్నాధపురం సబ్ స్టేషన్ పరిధిలో 33 కేవీ గోపాలపురం ఫీడర్ నందు కరెంటు నిలుపుదల చేయబడు తుందని ఎలక్ట్రికల్ ఏఈ ఎన్. నారాయణ అప్పారావు తెలిపారు. ఒక ప్రకటనలో పాత్రికేయులకు తెలియజేస్తూ ఈ ఫీడర్ లో ట్రీ కటింగ్ వర్క్ నిమిత్తం శుక్రవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతోందని, వ్యవసాయ వినియోగదారులకు త్రీఫేస్ సప్లై ఉదయం 05.00 ఐదు గంటల నుండి 8 గంటల వరకు మరియు మధ్యాహ్నం 1:00 నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రీఫేస్ సప్లై ఇవ్వబడును.

డ్రగ్స్, గంజాయి వినియోగించే వారిపై కఠిన చర్యలు

ఏపీ ఈగల్ ఐజిపి రవికృష్ణ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమండ్రి కేంద్ర కారాగారాన్ని ఏపీ ఈగల్ ఐజిపి ఆకే.రవి కృష్ణ, సందర్శించారు. ఈ సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో గంజాయి కేసుల్లో జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్డిపిఎస్ చట్టం తీవ్రతను వివరించారు. అనంతరం గంజాయి, నిషేధిత డ్రగ్స్ పై ఇక నేరాలు చేయబోమని ఖైదీలాచే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్డిపి ఎస్ చట్టం,1985 ప్రకారం డ్రగ్స్ అక్రమ రవాణా, నిల్వ, విక్రయం మాత్రమే కాకుండా, వాటి ద్వారా పొందిన అక్రమ ఆర్థిక లావాదేవీలను కూడా విచారించనున్నట్టు, ఈ క్రమంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యాపారాలు చేసే వ్యక్తులు, వారి సంబంధీకుల బ్యాంక్ ఖాతాలు, స్థిరాస్తులు, వాహనాలు, ఇతర ఆర్థిక వనరులపై దర్యాప్తు చేసి అక్రమ సొమ్మును గుర్తించి, సంబంధిత ఆస్తులను జప్తు చేస్తామన్నారు. మనీ ట్రైల్‌ను అనుసరించి అక్రమ లావాదేవీలను బయటపెడతామని, డ్రగ్స్ మాఫియాను మూలాలతో సహా నిర్మూలించడానికి ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్‌సీబీ, ఎక్సైజ్, ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేస్తున్నామన్నారు. పునరావృత నేరాలు లేదా పెద్ద స్థాయిలో మత్తు పదార్థాల రవాణా జరిపే వ్యక్తులపై ఈ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేసి వారికి సహకరించిన, ఆర్థిక సహకారం అందించిన వారిపై కూడా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు డ్రగ్-రహిత సమాజ నిర్మాణంలో అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ముద్దాయిలు భవిష్యత్తులో మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి, సమాజంలో మంచి పౌరులుగా మారాలని సూచించారు. అలాగే జైలు అధికారులతో చర్చించి ముద్దాయిల పునరావాసం కోసం కౌన్సిలింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, సూచించారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం ద్వారా సమ్మకం, గౌరవం తిరిగి పొందాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ కె.నాగేష్ బాబు ,జైలు సూపరింటెండెంట్ రాహుల్ , జైలు అధికారులు, ఈగల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల పింఛను పునరుద్ధరణకు మరో అవకాశం : ఎంపిడివో

విశాలాంధ్ర – గండేపల్లి : గండేపల్లి మండలంలో 2025 జనవరి నుండి వివిధ తేదీల యందు రివెరిఫికెషన్ చేసిన వికలాంగుల పింఛనుదారులలో 133 మందికి వివిధ కారణములతో అనర్హులుగా గుర్తించి పింఛన్లు నిలుపుదల చేయుచూ సచివాలయముల ద్వారా నోటీసులు జారీ చేశారు. అయితే ప్రభుత్వం వారు ఈ విధముగా నిలుపుదల చేయబడిన ఫించనుదారుల అర్హులు ఏవరైనా ఉంటే వారి ఫించను పునరుద్ధరించు కొనుటకు మరొక అవకాశం కల్పించినట్లు. వారు సచివాలయముల ద్వారా నోటీసులు అందిన 30 రోజులలోపు మండల పరిషత్ కార్యాలయము నందు రివెరిఫికెషన్ కొరకు ధరఖాస్తు చేసుకొనవచ్చునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె చంద్రరావు తెలియజేశారు. ధరఖాస్తు దారులు ధరఖాస్తుతో పాటు ఆధార కార్డు నకలు, సదరం సర్టిఫికేట్ నకలు మరియు నోటీసు జత చేసి ధారఖాస్తు చేసుకొనవలెనని ఎంపిడివో తెలిపారు.

వైద్యురాలికి సన్మానం

విశాలాంధ్ర – యు కొత్తపల్లి : ప్రతి ఏడాది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు జిల్లా స్థాయిలో ఇచ్చిన ఉత్తమ పనితీరు అవార్డు కొత్తపల్లి పిహెచ్సి వైద్యురాలు సిహెచ్ సుష్మ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కాకినాడలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వార్డు అందుకోవడంతో కొత్తపల్లి వైద్య సిబ్బంది బుధవారం వైద్యురాలును సుష్మని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిపట్ల అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తే ఫలితం వస్తుందని ఆమె తెలిపారు.

కుర్చీలు, పెన్నులు అందజేత

విశాలాంధ్ర – పెదపూడి : గాంధీ స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మంచిశెట్టి సతీష్ కుమార్ పాఠశాలకు 10 కుర్చీలు, 400 పెన్నులు అందజేశారు. 2015-16 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న సతీష్ బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయసులోనే దాతృత్వాన్ని చాటుకున్న సతీష్ ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. కార్యక్రమం అనంతరం సతీష్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర – గండేపల్లి : మండలం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మహిళలకు బీసీ కార్పొరేషన్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రమును బుధ వారం ఎంపీడీవో కర్రి చంద్రరావు పరిశీలించారు. తనిఖీ లో భాగంగా ఎంపీడీవో శిక్షణ పొందుచున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండు నెలల నుండి శిక్షణ ఎస్తున్న ట్రైనర్స్కు చెల్లించవలసిన వేతనములను ఇప్పించవలసినదిగా వారు ఎంపీడీవోను అడిగారు. సదరు విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు వారి సమస్యలను ఉన్నత అధికారులకు తెలియపరచి తగు చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏపిఎం సన్యాసిరావు, సిబ్బంది ఉన్నారు.

సరస్వతీదేవి విగ్రహం ప్రారంభం

విశాలాంధ్ర – తాళ్ళరేవు : మండలంలోని లక్ష్మీపతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సరస్వతిదేవి విగ్రహం ప్రారంభించారు. ఈసందర్భంగా దాత అంగాడి తాతారావు తన సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేయడం అభి నందనీయం అన్నారు. ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు పాఠశాలకి కావలసిన మౌలిక సదుపాయాలు కోసం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ(బాబి), టేకుమూడి లక్ష్మణరావు, వాద్దేవు వీరబాబు, వినోద్, కొప్పిశెట్టి బాబి, గ్రామ పెద్దలు సూర్యనారాయణ, గేదెల శ్రీను, మల్లాడి పోతురాజు, కట్టా త్రిమూర్తులు, విద్యాశాఖ అధికారులు మంగాయమ్మ, ఉమా, కామేశ్వరరావు, సోమరాజు, శ్రీను పాల్గొన్నారు.

ఎఆర్ఐఎస్ఇ4యు ప్రోగ్రామ్పై శిక్షణ

విశాలాంధ్ర – కాకినాడ : జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ ఐఎఎస్ని హెచ్సిఎల్ కంపెనీ ప్రతినిధి అయిన డి వినోద్ రిజనల్ హెడ్పాట్నర్ బుధవారం కలెక్టర్ని కలిసి హెచ్సిఎల్ టెక్నాలజీస్ నిర్వహిస్తున్న ఎఆర్ఐఎస్ఇ4యు ప్రోగ్రామ్ ద్వారా జరగబోయే శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. హెచ్సిఎల్ టెక్నాలజీస్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను, ఇన్నోవేటివ్ ఐడియాలజి ద్వారా వివిధ ప్రాజెక్టులను తయారు చేయడానికి హెచ్సిఎల్ కంపెనీ నిర్వహిస్తున్న ఎఆర్ఐఎస్ఇ4యు ప్రోగ్రామ్ ద్వారా 40 రోజుల పాటు శిక్షణ ఇవ్వనుంది. ఈ శిక్షణకు ఇంజనీరింగ్, డిగ్రీ, పిజి ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు. రిజిస్ట్రేషన్ కోసం వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ వద్ద సంప్రదించవలెను. ఈ ప్రోగ్రామ్ ప్రచారంలో భాగంగా వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర – మామిడికుదురు : భారతదేశానికి ఐటి రంగాన్ని పరిచయం చేసి విప్లవాత్మ మైన మార్పులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు అప్పన రామకృష్ణ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మామిడికుదురు సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానానికి ఆద్యుడని ఆనాడే ఎంతో ముందు చూపుతో టెక్నాలజీని, అవసరాన్ని గ్రహించి టెక్నాలజీ అభివృద్ధి పునాదులు వేశారని, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి గెద్దం వెంకటేశ్వరావు, వానరాశి దుర్గారావు, ఎం రత్నం, ఎన్ వెంకటేశ్వరరావు, వానరాసి దొరబాబు, బొంతు గంగాజలం, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మాణిక్రెడ్డికి రాజీవ్ గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు



విశాలాంధ్ర – కాకినాడ : మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థ అధ్యక్షులు డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణకు రాజీవ్ గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు అందుకున్నారు. ఉత్తర ప్రదేశ్ లక్నోకు చెందిన వర్ది వెల్ నెస్ ఫౌండేషన్ సహకారంతో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అండ్ ఎక్స్ లెన్స్ ఫౌండర్ అండ్ సీఈవో డాక్టర్ అరవింద్ మెహరా ద్వారా ఈ అవార్డు సర్టిఫికేట్ అందుకున్నారు. భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని ఈ పురస్కారం అందుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా డాక్టర్ మానికి రెడ్డి చేసిన అనేక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్యఆరోగ్య శిబిరాలు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాంలు, నేషనల్ సర్వీస్ స్కీం కార్యక్రమాలు గుర్తించి ఈ పురస్కారం వచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పేరిట ఈ అరుదైన పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉంది తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మానికి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మానికి రెడ్డిని డాక్టర్ జి ఉషా రాణి, డాక్టర్ ఎం నాని బాబు, డాక్టర్ ఎం శ్రీదేవి, ఎల్ మధు కుమార్ తదితరులు అభినందించారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర – ప్రత్తిపాడు : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఈగల్ క్లబ్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులు చెడు వ్యసనాలకు, వ్యామోహాలకు లోను కాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్స్, సెల్ ఫోన్లు వినియోగించరాదన్నారు. విద్యార్థులు చదువు పట్ల దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు వచ్చేలా విద్యార్థులు మెలగాలన్నారు. ఎస్సై లక్ష్మికాంతంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఐవిఆర్ఎస్ కాల్స్పై అవగాహన

విశాలాంధ్ర – కరప : కరప మండలం కోరిపల్లి గ్రామంలో ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్యం పై ఆరా తీసి తడి పొడి చెత్తను సేకరించే విధానాన్ని క్లాప్ మిత్రన్ని అడిగి తెలుసుకున్నారు. సేకరించిన చెత్తను ఎస్డబ్ల్యుఎస్ కేంద్రాలకు తరలించి సంపద సృష్టికి బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి పరిశుభ్ర గ్రామాలుగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర – కరప : మండలంలోని గొడ్డటిపాలెం గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన నక్క శ్రీను, పేరూరి కళ్యాణి, కుటుంబాలను కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు బుధవారం పరామర్శించారని బండారు మురళి తెలిపారు. ఆ కుటుంబాలకు భరోసా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరంరెడ్డి ముత్యాలరావు, పెద్దిరెడ్డి శివ నారాయణ, గుబ్బలసత్తిబాబు,భవాని వీరభద్ర పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

– 8మంది అరెస్ట్, రూ.13,500 స్వాధీనం

విశాలాంధ్ర – రావులపాలెం : రావులపాలెం మండలంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. కొమ్మరాజులంక శివారులోని పబ్లిక్ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఆ సమాచారం మేరకు రావులపాలెం ఎస్సై కెవి రమణారెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడి సమయంలో అక్కడ పేకాటలో నిమగ్నమైన ఎనిమిది మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ.13, 500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి కార్య కలాపాలను అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు. పేకాట శిబిరాలు సమాజాన్ని దెబ్బతీస్తాయని పోలీ సులు హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగుతాయని వారు తెలిపారు.

మూడు వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

– 50 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం

విశాలాంధ్ర – కాకినాడ : అసిస్టెంట్ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాకినాడ వి రేణుక వారి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శంఖవరం మండలం, రాజవరం గ్రామంలో బుధవారం విస్తృత దాడులు నిర్వహించి, మూడు వేల లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 50 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసి పారిపోయిన ఇంకొక వ్యక్తిని కూడా గుర్తించి కేసు నమోదు చేశారు. ఎవరైనా నాటుసారా తాగిన, రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోంటామని అసిస్టెంట్ కమిషనర్ రేణుక అన్నారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ వి రేణుక, ఏఈఎస్ వి రామకృష్ణ, సిఐ స్వామి, ఎస్సై కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

ముంపులోని పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - మామిడికుదురు : భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలను సంరక్షించుకునేందుకు పలు రకాల నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు తెలిపారు. బుధవారం రాజోలు మండలంలోని కడలి, వేగివారిపాలెం, తాటిపాక గ్రామాలు, మామిడికుదురు మండలంలోని మామిడికుదురు, నగరం గ్రామాలలో గ్రామాలలో శాస్త్రవేత్తలు పర్యటించి ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయం, జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా (ఏరువాక) కేంద్రం, అమలాపురం, ప్రధాన శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా ఎం నంద కిషోర్, డా వై సునీత, సీనియర్ శాస్త్రవేత్త, (ప్లాంట్ బ్రీడింగ్), డా వి రోజా, శాస్త్రవేత్త (ప్లాంట్ బ్రీడింగ్), మండల వ్యవసాయధికారి ఎన్‌వివి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సిపి రాధాకృష్ణన్‌ను కలిసిన ఎంపీ ఉదయ్

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్రంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉపరాష్ట్రపతి అభ్యర్థి చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను బుధవారం న్యూఢిల్లీలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందిస్తున్న సిపి రాధాకృష్ణన్ అంతకుముందు ఝార్ఖండ్ గవర్నర్‌గా, తెలంగాణకు ఇన్చార్జ్ గవర్నర్‌గా, పుదుచ్చేరి రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ పనిచేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాధికుడు, సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న సిపి రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని, ఆయన అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్‌కు జనసేన పార్టీ మద్దతు తెలుపుతుందని, రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

కుక్కుటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. డీఈవో కనపర్తి నాగేశ్వరరావు ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణీంద్ర కుమార్ పర్యవేక్షణలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి కారణం జగన్మోహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ 166 రోజులకు 35 లక్షల 32 వేల 773 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం వచ్చినట్లుగా వారు తెలిపారు.

వాడపల్లి వెంకన్నకు రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

- 28 రోజులకు రూ.1,42,16,807

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవ స్థానానికి ఈనెల రికార్డు స్థాయిలో 1 కోటి 42,16,807 రూపాయలు హుండీ ఆదాయం లభించింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. 28 రోజులకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన హుండీలు, ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి రూ.1,19,58,204, అన్న ప్రసాద హుండీల నుంచి రూ.22,58,603 వెరసి రూ.1,42,16,807 ఆదాయం వచ్చిందని డీసీ చక్రధరరావు. తెలిపారు. అలాగే 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి, 10 విదేశాల కరెన్సీ 46 నోట్లు వచ్చాయని చెప్పారు. అయితే దేవస్థానం అధికారులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు భక్తులు హుండీలలో పువ్వులు, తులసి ఆకులు వేయడంతో చాలా కరెన్సీ నోట్లు పాడైపోయాయి. ఆలయ ప్రాంగణంలో పలు చోట్ల ఫ్లెక్సీల పైనా, ప్రతి హుండీ పైనా పువ్వులు, ఆకులు వేయవద్దని సూచనలు ఉన్నా కొం దరు భక్తులు అవగాహనా రాహిత్యంతో పువ్వులు, ఆకులు వేస్తుండడంతో కరెన్సీ నోట్లు పాడైపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులు హుండీలలో నగదు, నాణేలు మాత్రమే వేయాలని, పువ్వులు, ఆకులు వేయవద్దని డీసీ చక్రధరరావు కోరారు. పర్యవేక్షణాధికారులుగా వి సత్యనారాయణ అసిస్టెంటు కమీషనరు, జిల్లా దేవదాయ శాఖ అధికారి, అమలాపురం. టివిఎస్‌ఆర్ ప్రసాద్, తనిఖీదారు, డి సతీష్ కుమార్, సూపరింటెండెంటు, జిల్లా దేవదాయ శాఖ ఆధికారి వారి కార్యాలయం, అమలా పురం. బి కిరణ్ ఈవో గ్రూపు దేవాలయములు, గోపాలపురం అర్చకస్వా ములు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, కెనరా బ్యాంక్, రావులపాలెం దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.

తాత్కాలిక ధ్రువపత్రం ఉన్నవారి పెన్షన్ల నిలుపుదల లేదు: కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : మానసిక వికలాంగత్వం (ఎమ్.ఆర్), మానసిక అనారోగ్యం (ఎమ్.ఐ) కేటగిరీల కింద తాత్కాలిక వైద్య ధ్రువ పత్రం జారీ చేయబడిన వారికీ ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు నిలుపుదల కావని, ఎలాంటి నోటీసులు కూడా జారీ చేయబోమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 4,328 మంది ఈ రెండు కేటగిరీల కింద పెన్షన్లు పొందుతున్నారు. వారిలో ఇప్పటివరకు 1,402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 477 మందికి నోటీసులు జారీ చేశారు. ఎమ్.ఆర్ కేటగిరీలో: 18 ఏళ్ల లోపు వయస్సు కలిగిన 256 మందికి తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీ చేశారు. ఎమ్.ఐ కేటగిరీలో: మొత్తం 1,157 మందిలో 429 మందికి పరీక్షలు జరగగా, అందులో పెన్షన్ నిలిపి వేసిన 206 మంది లో 204 మంది 18 ఏళ్ల లోపు వారే అని, వారికి తాత్కాలిక ధ్రువపత్రం జారీచేశామని కలెక్టర్ వివరించారు. కాబట్టి, తాత్కా లిక ధ్రువపత్రం ఉన్న ఎవరికీ నోటీసులు రాకపో వడంతో పాటు, పెన్షన్లు నిలుపుదల కానని స్పష్టంగా తెలిపారు. అర్హుల పెన్షన్లు నిలుపుదల కావు , ఆగస్టు 25లోగా అప్పీల్ చేసుకోవాలి. మిగిలిన కేటగిరీల్లో నోటీసులు అందు కున్న వారు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. అవయవ సంబంధ, వినికిడి లేదా చూపు సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులు తమ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు లేదా మండల ప్రజా అభివృద్ధి అధి కారులకు ఆగస్టు 25లోగా అప్పీల్ చేసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి పెన్షన్ నిలుపుదల జరగదని కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జి.జి.హెచ్. సూపరింటెండెంట్ డా. ఎమ్. లక్ష్మి సూర్యప్రభ, డీ.ఆర్.డీ.ఎ పీడీ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, డి.సి.హెచ్.ఎస్. పద్మ, వైద్యులు ఎల్. సాయి బాలాజీ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

విశాలాంధ్ర - అమలాపురం : జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని ఎస్సీ, ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేశారని ఎస్సీ కార్పొరేషన్‌కు పూర్వపు వైభవం తీసుకొచ్చి కార్పొరేషన్ ద్వారా ఎస్సీల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ పేర్కొ న్నారు. బుధవారం అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్ నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీకరించారు. గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని నూతన జవసత్వాలను తీసుకొచ్చే దిశగా కూటమి ప్రభుత్వం దళితుల డిమాండ్కు అనుగుణంగా కార్పొరేషన్ ద్వారా తొలి విడతలోనే రూ.340 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. తద్వారా ఎస్సీ యువతలో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక సపోర్టుకు చర్యలు తీసు కుంటూ స్వర్ణాంధ్ర 2047 నాటికి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే సంకల్పానికి నిదర్శనంగా మాల యువతను వ్యాపారవేత్త పారిశ్రామికవేత్తగాను ప్రోత్సహించేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా లాభదాయకమైన వ్యాపార వేత్తగా ఎదిగేందుకు ఇంకిమ్యేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని విధాలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారికి రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 330 మందికి టైలరింగ్‌లో శిక్షణ, 17 ట్రేడులలో 2వేల మందికి మూడు కోట్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మాలల అవసరాలు, ఆకాంక్షలు తెలుసుకొని వారి ఆర్థిక ప్రగతికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. యువతకు శిక్షణ ద్వారా అర్హత సర్టిఫికెట్లు పొంది రాయితీలతో కూడిన యూనిట్ల స్థాపనకు ముందుకు రావాలన్నారు. ఎస్సీలకు ఆర్థిక సపోర్టును అందించి బలమైన పునాదిని వేసేందుకు వ్యాపార పరిజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక్ కుమార్, మద్దా మనీ, కొల్లాబత్తుల అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలి

- మాలల అభివృద్ధికి అధిక శాతం రుణాలు అందించాలి
- రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్‌కు దళిత ఐక్యవేదిక వినతి

విశాలాంధ్ర - అమలాపురం : రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా చేసిన ఎస్సీ వర్గీకరణ వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలోనూ ముఖ్యంగా మాల సామాజిక వర్గం అధిక సంఖ్యలో ఉన్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాలల అభివృద్ధి కొరకు అధిక శాతం రుణాలు కేటాయించాలని, మాల సామాజిక వర్గాన్ని అణచివేసే ప్రభుత్వ కుట్రలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం చేసిన రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్‌ను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్‌తో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏక పక్షంగా ఏకసభ్య కమిషన్ నియ మించి ఆ కమిషన్ ఇచ్చిన తప్పుడు రిపోర్టుల ఆధారంగా చేసుకొని రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను అన్యాయంగా విడదీశారని ఇది రాజ్యాంగంలో 341 ఆర్టికల్‌కు విరు ద్ధమని తెలిపారు. రాజీవ్ రంజాన్ మిశ్రా కమీషన్ తప్పుడు రిపోర్టుతో మాలలపై కక్ష కట్టి రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారుల్లో వర్గీకరణ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాలల అభివృద్ధికి అధిక శాతం రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ సమక్షంలో చైర్మన్‌కు వినతిపత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక చైర్మన్ భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డిబి లోక్ కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసు కపట్ల రఘుబాబు, కోకన్వీనర్ రేవు తిరుపతి రావు, నెల్లి లక్ష్మీపతి, నూకపెయ్యి చిన్న, నెల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన



విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : జిల్లా ఎస్పి డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు కాతేరు జెడ్ పి హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో వారు సూచించారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లో అపరిచితులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థులు అనవసర లింక్‌లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి కూడా ఈ సందర్భంగా వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని లేదా ‘www.cybercrime.gov.in’ వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ ల్యాబ్ సిబ్బంది వై వి సురేష్ , డి. మహేష్ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

విశాలాంధ్ర - రాజానగరం : వర్షకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తూర్పు గోదావరి జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎన్.వసుంధర అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం(పి హెచ్ సి) ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.దీనిలో భాగంగా వార్డు గదులు, ఓపీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు.అలాగే టీబీ చికిత్స కోసం వచ్చిన ఒక యువకుడుకి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిసార వ్యాధి, సీజనల్ జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రతినెలా 10,11 తేదీల్లో లెప్రసీ (కుష్టి వ్యాధిగ్రస్తులకు) డీపీఎంఆర్ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గర్భిణులకు అందించే హెచ్ఐవీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

దృశ్యమాలిక

భారత కమ్యూనిస్టుపార్టీ పశ్చిమగోదావరి జిల్లా మహాసభల సందర్భంగా బుధవారం జరిగిన ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, విప్లవగీతాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు. పతాకావిష్కరణ చేస్తున్న నెక్కంటి జగదాంబ,

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరద ఇబ్బందులు

విశాలాంధ్ర - వేలేరుపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన విధానంలో పోలవరం నిర్వాసితులైన గోదావరి వరద బాధితులకు పునరావాసం కల్పించకపోవడం వలన వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న పలు ప్రాంతాలను సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి

మన్నవ కృష్ణ చైతన్య

కిషోర్, స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. రహదారులు ముంపుకు గురవటం వలన సుమారు 20 గ్రామాలకు రాకపోకల నిలిచిపోయి వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలం అంతా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి ప్రభుత్వాలు కల్పించాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపుకు గురవుతున్న ఆయా గ్రామాలకు సరైన విధానంలో పునరావాసం కల్పించి ఉంటే ఇప్పుడు ఆ పరిస్థితులు ఎదురయ్యేవి కావన్నారు. వరదల సమయంలో హడావుడి చేయటం ఆ తరువాత పట్టించుకోకుండా వదిలివేయటం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్నారు. ప్రతి ఏడాది గోదావరి, శబరి నదుల వరదల వలన సరైన వసతి, ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వాలు ఏళ్ల తరబడి నాన్సుడు ధోరణి వలన వారు సర్వం కోల్పోయారని అన్నారు. నిర్వాసితుల పట్ల ప్రభుత్వాల తీరు ఏమాత్రం సమంజసం కాదన్నారు. గడిచిన 15 ఏళ్లుగా పునరావాసం కల్పిస్తామంటూనే కాలం గడిపేసారని అన్నారు. ఇప్పటికైనా గోదావరి వరదల వలన వారు పడుతున్న ఇబ్బందులను గమనించి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, స్థానిక ఎర్ర మధు, నాయకులు కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, పిట్ట వీరయ్య బంధం అర్జున్, కరటం వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో యువతకు కొత్త అవకాశాలు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాలు సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రిక అని ఈ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, గోదావరి జిల్లాలు వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా ముందంజలో నిలుస్తాయని జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సాంకేతికత, యువత కలయికతో చిన్న ఆవిష్కరణలు కూడా పెద్ద పరిశ్రమలుగా ఎదగగలవని, రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉద్యోగం లేదా వ్యాపారం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. బుధవారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, కలెక్టర్ పి ప్రశాంతి లు ప్రారంభించారు.

సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రిక రతన్ ఇన్నోవేషన్ హబ్" : మంత్రి నిమ్మల రామానాయుడు

తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రాజమహేంద్రవరం లోని బొమ్మూరు జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రికగా ఈహబ్‌ను అభివర్ణించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం, రాజ

మహేంద్రవరం ప్రాంతాల్లో ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈహబ్‌లతో యువతలోని నైపుణ్యాలను వెలికితీసి, కొత్త ఆవిష్కరణల ద్వారా నిరుద్యోగ నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తూ, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించేం దుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పాలనలో పరిశ్రమలు వెనక్కి తగ్గితే, చంద్రబాబు, లోకేష్ వాటిని తిరిగి రప్పిస్తున్నారని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం పరిశ్రమల సహకా రంతో ప్రత్యేక శిక్షణ అందిస్తుందని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గోదావరి జిల్లాలకు పారిశ్రామిక బాటలు వేసిందని నిమ్మల అన్నారు.

"సాంకేతికత , యువత కలయికతో కొత్త యుగం" : మంత్రి కందుల దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలోని ప్రతిభకు సాంకేతిక సహకారం లభిస్తుందని అన్నారు. చిన్న స్థాయి ఆవిష్కరణలు కూడా పెద్ద స్థాయి పరిశ్రమలుగా ఎదగడానికి ఈ కేంద్రం పునాది వేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఒక ఉద్యోగం లేదా ఒక వ్యాపారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

"రాబోయే తరానికి దిక్సూచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్" : ఎమ్మెల్యే గోరంట్ల

సభాధ్యక్షులు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, బొమ్మూరు పాలిటెక్నిక్ చరిత్రలో ఇది కొత్త మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

కొత్త ఆలోచనలతో కూటమి ప్రభుత్వం ముందుకు': ఎమ్మెల్యే ఆదిరెడ్డి

అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంతోనే ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి నిలిచిపోయిందని, ఇప్పుడు కొత్త ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు.

"రాష్ట్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్సీ సోమువీర్రాజు

ఎంఎల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ, వికసిత్ భారత్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లాలన్నదే కేంద్రం ఆలోచన అని అన్నారు. ఇప్పటికే క్వాంటమ్ సెంటర్‌కు రూ.1000 కోట్ల మంజూరు చేయడానికి కేంద్రం సుముఖత తెలిపిందని, ఏపీ తలపెట్టిన ప్రతి ఆవిష్కరణాత్మక కార్యక్రమానికి ప్రధాని మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, గ్రీన్ కోర్ ఛైర్మన్ జీ. రాంబాబు, నన్నయ యూనివర్సిటీ వీసీ వి. ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఛాన్సలర్ కే వి వి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు), ఆదిత్య యూనివర్సిటీ ఛైర్మన్ శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కేవీఆర్ రావు, ఓఎన్జిసి ప్రతినిధి కే వి కే రాజు , తాడేపల్లిగూడెం ఎన్ఐటి ప్రతినిధి రవికిరణ్ శాస్త్రి, వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధి శ్రీరామ్, జిల్లా పరిశ్రమ అధికారి వనిధర్ రామన్ పాల్గొన్నారు.

సేవా సంఘాలు ఏర్పడడం శుభ పరిణామం

విశాలాంధ్ర - ఏలూరు: నూతన సేవా సంఘాలు ఏర్పడడం శుభ పరిణామం అని, సామాజిక సేవ సంఘటితంగా చేసే అవకాశాలు వస్తాయని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు .ఏలూరు గ్రీన్ సిటీ లోని లయన్స్ జిల్లా లీడర్షిప్ హాలులో జరిగిన ఏలూరు లక్ష్మీ గణపతి లయన్స్ క్లబ్ నూతన చార్టర్ ప్రధాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఏలూరు పరిశల ప్రాంతాలలో మహిళల ఆరోగ్యం, బాలల వ్యక్తి త్వ వికాసం పై ప్రత్యక దృష్టి పెట్టాలని నూతన సభ్యులకు పిలుపునిచ్చారు. మల్లాది శివ పార్వతి నూతన అత్యక్షులుగా ప్రమాణం చేశారు . ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్ బాబు, కౌన్సిల్ చైర్మన్ మేక శ్రీరామ్ సురేష్, జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు, పూర్వ జిల్లా గవర్నర్లు వేమా కోటేశ్వర రావు , విజయ భాస్కర రెడ్డి , కృష్ణం రాజు , ఈపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ఈ క్రాప్ తప్పనిసరి

విశాలాంధ్ర -ముసునూరు : రైతులు తాము సాగు చేసే పంటల వివరాలను ఈ క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ.చాముండేశ్వరి సూచించారు. బుధవారం చెక్కపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలకు ఈ -క్రాప్ నమోదు ప్రక్రియ అనుసంధానమన్నారు. కౌలు రైతులు సాగు హక్కు పత్రాలు విధిగా పొందాలని తెలిపారు. వరి పైరు దుబ్బు చేసే దశనుండి పొట్ట దశలోకి చేరుకుంటున్న తరుణంలో పైరుకు రెక్కల పురుగు, కాండం తొలిచిపురుగు ఆశించే ప్రమాదం ఉందని దీని నివారణకై వేప కషాయం గాని,వేప నూనె 1500 పి పి యం ను త్రీ ఎంఎల్ ఒక లీటర్ నీటికి లేదా వెబ్సైట్ 1.5 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కాటేపల్లి ప్రసాదు, కంచర్ల సత్యనారాయణ,శ్రీనివాసరావు,గోగులమూడి చిన్ని, కాటేపల్లి సురేంద్ర రైతు సేవ కేంద్రం సిబ్బంది వెంకటలక్ష్మి శివ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జేసీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దాపురం : ఈ నెల 23న సీఎం చంద్రబాబు పెద్దాపురం నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహూల్ మీనా, ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జ్యోతుల నవీన్, సీఎంఓ కార్యాల సిబ్బంది ఏర్పాట్లు పరిశీలించారు. స్థానిక సామర్లకోట రోడ్డులోని హెలీప్యాడ్, ఎదురుగా లే అవుట్‌లో ప్రజా వేదిక, మరిడమ్మ అమ్మవారి ఆలయ దర్శనం, అనంతరం ఎదురుగా ఉన్న పార్కు సుమారు రూ.1.50 కోట్లు శంఖుస్థాపన పనులను వారు పరిశీలించారు. ఏర్పాట్లు పరిశీలన అనంతరం ఉన్నతాధికారులు, సీఎంఓ కార్యాలయం నిర్ణయం మేరకు పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, కుమారస్వామి, ఆర్డీఓ శ్రీరమణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, కమిషనర్ శ్రీకాంత్రెడ్డి తదితరులున్నారు.